# నూతన పారిశ్రామిక కారిడార్లు అనుమతించాలి

## కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తో సిఎం రేవంత్.



2వ పేజీలో...

న్యూఢిల్లీ యదార్థవాది: హైదరాబాద్ వయా మిర్యాలగూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ. 2,300 కోట్లు విడుదలవుతాయన్నారు. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# భీమవరానికి రఘురామ



## సంక్రాంతి సంబరాల కోసం ససొంతగడ్డకు రాక పూలవర్షం కురిపించిన అభిమానులు

భీమవరం యదార్థవాది:రాబోయే ఎన్నికల్లో తాను టీడీపీ - జనసేన పార్టీల తరపునే పోటీకి సిద్ధంగా ఉన్నానని వైసీపీ రెబల్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. నాలుగేళ్ల అనంతరం శనివారం నాడు భీమవరానికి రఘురామ వచ్చారు. ఢిల్లీ నుంచి రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఆయనకు ఎయిర్‌పోర్టులో అభిమానులు భారీ స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్ మధ్య భీమవరానికి చేరుకున్నారు. రఘురామపై అడుగడుగునా అభిమానులు పూలవర్షం కురిపించారు. భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రఘురామ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం రఘురామ మాట్లాడుతూ 'భీమవరం రావడం చాలా ఆనందంగా ఉంది.

4వ పేజీలో...

# కాళేశ్వరంపై విజిలెన్స్ విచారణ

## మంత్రి ఉత్తమ్ వెల్లడి

హైదరాబాద్ యదార్థవాది: తెలంగాణలో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు తప్పిదాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త ఆయకట్టుకు

2వ పేజీలో...

# రామమందిరాన్ని ఈవెంట్‌గా మార్చేస్తున్నారు

## బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

సూర్యాపేట యదార్థవాది: తామంతా రామ భక్తులమేనని రామ మందిరం అంశాన్ని బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈవెంట్‌గా మారుస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు:ౕనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ఎంపీ బండి సంజయ్ పిచ్చిగా మాట్లాడుతున్నాడని

4వ పేజీలో...

# ప్రజలకు ప్రముఖుల సంక్రాంతి శుభాకాంక్షలు

హైదరాబాద్ యదార్థవాది: సంక్రాంతి సందర్భంగా ప్రజలకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ తమిళి సై తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ ఏడాది అయోధ్య రామ మందిరం ప్రారంభం కాబట్టి అందరికీ ప్రత్యేకమేనన్నారు. రామ్ మందిర్ పాటను తెలుగు హిందీ భాషల్లో విడుదల చేస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఢిల్లీ పర్యటన రాజకీయ పర్యటన కాదని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని

2వ పేజీలో...

# చంద్రబాబుతో షర్మిల భేటీ..

## కుమారుడి వివాహానికి ఆహ్వానం



విజయవాడ యదార్థవాది : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఏపీ సీఎం వైఎస్ జగన్ సోదరి, కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల కలిశారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి ఆమె వెళ్లారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. పెళ్లికి వచ్చి ఆశీర్వదించాలని చంద్రబాబును కోరారు. చంద్రబాబుతో తన భేటికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని షర్మిల స్పష్టం చేశారు. తన కుమారుడు పెళ్లికి చంద్రబాబును పిలించేందుకు మాత్రమే వెళ్లానన్నారు. గతంలో తన కుటుంబంలో పెళ్లిళ్లకు చంద్రబాబును వైఎస్ఆర్ పిలిచారని గుర్తుచేశారు. క్రిస్మస్

2వ పేజీలో...

# టీడీపీ జనసేన కూటమిలోకి బీజేపీ

## కాపు సంక్షేమసంఘం నేత హరిరామజోగయ్య

ఏలూరు యదార్థవాది: టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీని కూడా చేర్చుకోవాలని సూచించానని అందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సానుకూలంగా స్పందించారని మాజీ ఎంపీ కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య తెలిపారు. శనివారం నాడు తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ పవన్‌తో ఇటీవల మంగళగిరి జనసేన కార్యాలయంలో రెండు గంటలపాటు చర్చించానని తెలిపారు. 2019 ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసి పది వేలకు పైగా ఓట్లు సాధించిన 60 సీట్లను మళ్లీ జనసేనకే కేటాయించాలని కోరారు. కనీసం 40 సీట్లు అయినా కేటాయించాలని నేడు జనసేన శ్రేణులు ఆశిస్తున్నాయని తెలిపారు. నాలుగు కోట్ల మంది ప్రజలకు అన్ని అవసరాలు తీర్చగలిగే ఉమ్మడి మేనిఫెస్టోను రూపొందించాలని సూచించానని అన్నారు. పవన్ పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం, భీమవరం , తాడేపల్లిగూడెం స్థానాల్లో ఏదో ఒక చోట నుంచి పోటీ చేయాలని కోరినట్లు తెలిపారు. పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ధృఢంగా ఆశిస్తున్న కార్యకర్తల కోసం కనీసం రెండేళ్లు పవన్‌కు ముఖ్యమంత్రి స్థానం కల్పించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయని హరిరామ జోగయ్య పేర్కొన్నారు.

# 3 రికార్డులపై కన్నేసిన కింగ్ కోహ్లి

ఆదివారం భారత్, అఫ్గానిస్థాన్ మధ్య రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. ఇండోర్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ ద్వారా విరాట్ కోహ్లి టీ20 క్రికెట్‌లోకి పునరాగమనం చేయనున్నాడు. అంటే ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో విరాట్ కోహ్లి ఆడలేదనే సంగతి తెలిసిందే.ఇప్పుడు 2వ

4వ పేజీలో...

చేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని దానిని ఉప సంహరించుకొని నూతన ప్రతిపాదనలు వంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి ఫీల్డ్‌కు మార్చితే పార్క్‌కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. టెక్నికల్ టెక్స్ టైల్స్ (బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసినందున రాష్ట్రానికి టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కేంద్రం, రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

పాటు నీటిపారుదల శాఖలోనూ భారీగా అప్పులు చేసిందన్నారు. ఖర్చు అప్పులు తెచ్చినా అందుకు తగ్గట్లుగా రైతులకు ప్రయోజనం చేకూరలేదన్నారు. తమ ప్రభుత్వం అవసరం మేరకే ఖర్చులు చేస్తుందని చేసిన ప్రతి రూపాయికి విలువ ఉండేలా పనులు చేస్తామన్నారు. కాళేశ్వరం తప్పిదాలపై తమ ప్రాజెక్టు ద్వారా ఎంతమేర సాగు జరుగుతుంది, మరిన్ని ఎకరాలకు నీరు అందించే అవకాశాలపై చర్చ జరిగింది. కొత్త ఆయకట్టు వివరాలపై ఇరిగేషన్ సెక్రటరీ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇంజనీర్‌లతో ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై మంత్రి ఉత్తమ్ సమీక్షించారు.

## ప్రజలకు ప్రముఖుల సంక్రాంతి శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి...

మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు పై కైట్ ఫెస్టివల్‌ని శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ పతంగుల పండగ అంటే ఆనందం, ఆహ్లాదంతో పాటు సూర్యరశ్మి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. పతంగులకి దారం ఆధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు ఆధారమని చెప్పారు. సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండగ జరుగుతుందని హరీష్‌రావు పేర్కొన్నారు.

## ఆర్టీసీకి పెరగనున్న ఆదాయం

### ఉమ్మడి జిల్లా నుంచి పలు ప్రత్యేక బస్సులు

ఆదిలాబాద్ యదార్థవాది : ఆదిలాబాద్ రీజియన్‌లో సంక్రాంతి పండగ వారం రోజుల్లో భారీగా ఆదాయం సమకూరిందని తెలుస్తోంది. ఈ సారి కూడా పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 13,14,15 తేదీల్లో అదనపు సర్వీసులు నడుపుతుండగా.. తిరుగు ప్రయాణంలో ఈనెల 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు మరిన్ని బస్సులను పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో ఉన్న డిపోల నుంచి రాష్ట్ర రాజధాని మరిన్ని 55సర్వీసులను నడుపుతున్నారు.నిర్మల్ ,మంచిర్యాల, కాగజ్‌నగర్, సిర్పూర్(టీ), బెల్లంపల్లి, మందమర్రి, బాసర ప్రాంతాలకు రైలు సౌకర్యం ఉంది. రైళ్లలోనూ తమ స్వస్థలాలకు చేరేందుకు ప్రయాణికులు పెద్ద ఎత్తున వరుస కడుతున్నారు. దీంతో ఆయా రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. సంక్రాంతి పండగ నేపథ్యంలో వాహనాల రద్దీ ఉంటుందని.. నేరడిగొండ, కడ్తాల్ టోల్ ప్లాజాల వద్ద అన్ని ద్వారాలు తెరిచేశారు. చాలామంది బస్సు ప్రయాణాన్ని ఎంచుకోవడంతో వీటికి డిమాండ్ భారీగా పెరిగింది. సాధారణ రోజుల్లో హైదరాబాద్‌నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 500-600 వరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. అదే సంక్రాంతికి ముందు మూడురోజులు ఆ సంఖ్య ఇంకా పెరుగుతుంది. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. చాలామంది ట్రావెల్స్ నిర్వాహకులు సీట్లను బ్లాక్ చేసి మూడింతలు, నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నారు. రవాణాశాఖకు ఛార్జీలు ఎగవేసేందుకు తప్పుడు మార్గాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న నిర్వాహకులు ప్రతి స్టేజీలో ఆపుతూ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నాయి. ఉన్నతాధికారులు ప్రమాదాలు జరిగిన సమయాల్లో హడావుడి చేయడం, తర్వాత చేతులు దులిపేసు కోవడం సర్వసాధారణమైందనే విమర్శలున్నాయి. పలు ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనలను గాలికి వదిలేస్తున్నాయి.

## చంద్రబాబుతో షర్మిల భేటీ..

మొదటిపేజీ తరువాయి...

సందర్భంగా చంద్రబాబు, లోకేశ్‌కు స్వీట్లు కూడా పంపిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడిపెట్టవద్దని కోరారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు కూడా స్వీట్లు పంపానని అన్నారు. "రాజకీయం అనేది మా జీవితం కాదు, అది మా వృత్తి. ప్రజా పోరాటంలో భాగంగా విమర్శలు చేసుకుంటాం కానీ.. రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ఉండకూడదు. స్నేహపూర్వక వాతావరణం ఉండాలి. నాకు ఏ బాధ్యతలు ఇవ్వాలనేది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇష్టం. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్ఆర్ అనేవారు. రాహుల్ ప్రధాని అయితేనే దేశంలో మతకలహాలు తగ్గుతాయి" అని షర్మిల అన్నారు.

## మాట తప్పని నాయకుడు మీరు..!

## ఎస్మా ఎలా ప్రయోగిస్తారు..?

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విజయవాడ : ఏపీలో అంగన్వాడీల సమ్మె కొనసాగుతూనే ఉంది.. శుక్రవారం రోజు ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మె కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు కార్మిక సంఘాల నేతలు అయితే, అంగన్వాడీలు నెల రోజులుగా సమ్మె చేస్తున్నా కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన మాట తప్పని నాయకుడు మీరు ఎస్మా ఎలా ప్రయోగిస్తారు..? అంటూ సీఎం వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. వారి ఉద్యోగం కాదు మూడు నెలల్లో సీఎం జగన్ ఉద్యోగం ఊడిపోతుందని జోస్యం చెప్పారు. అంగన్వాడీల సమస్యల పరిష్కరించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేస్తాం అని హెచ్చరించారు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను మార్చడంపై అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ సెటైర్లు వేశారు కళ్యాణదుర్గంలో పనికిరారు అని ఉషశ్రీ చరణ్‌ను పెనుకొండకు పంపారు. ఆలూరులో పనికిరాని గుమ్మనూరు జయరాంను కర్నూల్ ఎంపీగా పంపారు.. ఆ స్థానాల్లో పనికి రానివాళ్లు మరోస్థానంలో ఎలా పనికివస్తారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 460 మండలాలు కరవుతో అల్లాడుతున్నాయి. గ్రామాలకు గ్రామాలు వలసలు వెళ్తున్నాయి. సీఎం వైఎస్ జగన్ మాత్రం రాష్ట్రమంతా హాయిగా ఉన్నట్టు ప్రకటనలు ఇస్తున్నారు

లక్ష్యంగా సిఎం కెసిఆర్ ప్రాజెక్టుల కోసం కృషి చేసారని అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్తు అందిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకున్నామని అన్నారు. కాళేశ్వర్ నీటిని తెచ్చామన్నారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి మీదుగా మిడ్ మానేరుకు నీరు వస్తుందని, అక్కడి నుంచి మల్లన్నసాగర్ వరకు నీరు వచ్చేలా పనులు జరిగాయన్నారు. మిడ్ మానేరు నుంచి మల్లన్నసాగర్ 42 కి.మీ.ల దూరం ఉండగా అందులో 33 కి.మీ.ల దూరాన్ని రూ. 10 వేల కోట్లు వెచ్చింది సొరంగం తవ్వకం చేపట్టామన్నారు. మల్లన్నసాగర్ నుంచి నల్గొండ, నిజాంసాగర్, కామారెడ్డి ప్రాంతాలకు సాగునీటిని అందించాన్నారు. రూ. 40 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగు నీరు సరఫరా చేసామన్నారు. విద్యుత్ ఉత్పాదనరంగంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేసామని అన్నారు. కేసీఆర్ ఆశించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో25 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించి మిగులు విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా మార్చాలనే సంకల్పంతో కృషిచేసామన్నారు. ఇవన్నీ ఆస్తులు సృష్టించినట్లే కదా అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, కొత్త ప్రాజెక్టుల రూపకల్పన వేగంగా జరిగిందన్నారు. గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు కరెంటు సమస్యలు ఉత్పన్నం కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక సమస్యలు ఉన్నప్పటికీ విద్యుత్‌ను కొనుగోలు చేసి సరఫరా చేశామన్నారు. కేసీఆర్ స్వీయ పర్యవేక్షణ వల్ల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లు త్వరితగతిన పూర్తి చేసుకొని ఉత్పత్తి చేసుకోగలి గామని అన్నారు. రైతులకు కూడా 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలన్న కేసీఆర్ ఏకైక లక్ష్యం నేరవేరిందన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. వాస్తవ అభివృద్ధిని చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టారని, దీని వల్ల రైతులు, అన్ని వర్గాల వినియోగదారులు సంతోషంగా ఉన్నారన్నారు.

## కోడిపందాలు నిర్వహించే ప్రాంతాల్లో ఆంక్షలు

- ప్రత్యేక బృందాలతో పోలీసుల గస్తీ
- బరులు నిర్వహించే ప్రాంతాల్లో పరిశీలన

ఏలూరు యదార్థవాది: పశ్చిమగోదావరి జిల్లాలో కోడిపందేలు జరిగే ప్రాంతాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. జిల్లాలోని భీమవరం, వెంప, ఐ. భీమవరం, కలగంపూడి, శ్రీనివాసపురం, కొప్పాక ప్రాంతాల్లో కోడిపందాలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అయితే ఈ ప్రాంతాల్లో పోలీసులు 144 సెక్షన్ విధించడంతో పందేల పరిస్థితి ఏమిటన్నది అర్ధంగాకుండా ఉంది. అంతేగాకుండా కోడిపందాలను అడ్డుకునేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు 60 బృందాలను ఏర్పాటు చేశారు. ఇక కోడి పందేలు నిర్వహించే బరుల దగ్గర లిక్కర్ అమ్మకాల నిరోధానికి ఎక్సైజ్ అధికారులు బృందాలను ఏర్పాటు చేశారు. ఇదిలావుంటే జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ కోడిపందేలను జరగనివ్వబోమని.. అదే సమయంలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తామని ఎస్పీ ఎం.రవిప్రకాష్ అన్నారు. కోడిపందేలకు అనుమతు లివ్వాలంటూ కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన నేపథ్యంలో గతేడాది సంక్రాంతి సమయంలో ఇచ్చిన తీర్పే ఈసారీ వర్తిస్తుందని చీఫ్ జస్టిస్ బెంచ్ వెల్లడించింది. ప్రాంగణాల్లోకి వెళ్లి కోళ్లను పట్టుకోకూడదని, రైతులను అరెస్టు చేయకూడదని తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తామన్నారు. కోళ్లను పెంచుతున్న వారిని, రైతులను అరెస్టు చేయబోమని పేర్కొన్నారు. కానీ కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామన్నారు. ఈ సంక్రాంతికి జిల్లాలో కోడిపందేలు జరగకుండా అడ్డుకునేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. హైకోర్టు ఉత్తర్వులను పాటిస్తామని పేర్కొన్నారు. కోడి పందేలను అడ్డుకొనేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపామని చెప్పారు. వీరు ఆయా ప్రాంతాల్లో వీడియో కెమెరాలతో సహా నిఘా వేసి పందేల కోసం జరిగే ఏర్పాట్లను నిలువరిస్తారని పేర్కొన్నారు. దీనిపై పోలీసు అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. కోడిపందేలు నిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. అలాగే కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.

## అనంతగిరి ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

వికారాబాద్ : జిల్లా పరిధిలోని అనంతగిరి ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి తాండూరు వెళ్తున్న ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పింది. అనంతరం బస్సు ఘాట్ రోడ్డులో ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం వికారాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పొదల్లో చిక్కుకున్న బస్సును, క్రేన్ సాయంతో బయటకు తీస్తున్నారు. ఆ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.



ఖమ్మం యదార్థవాది: సంక్రాంతి బరిలో తెలంగాణ కోళ్లు హల్‌చల్ చేస్తున్నాయి. ఇక్కడి కోళ్లకు గిరాకీ ఉండడంతో కోళ్లను పెంచిన వారు దండిగా సంపాదిస్తున్నారు. నల్లగొండ,వరంగల్,ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి పందెంకోళ్లను కొనుక్కుని పోతున్నారు. అనేక కుటుంబాల వారు సుమారు 30 ఏళ్ల నుంచి ఇక్కడ పందెం కోళ్లను పెంచుతున్నారు. గతంలో స్థానికులు ఇక్కడ పందేలు ఆడేవారని, పోలీసుల దాడులు పెరగడంతోపాటు ఆర్థికంగా నష్టపోతుండడంతో వాటిని పక్కనపెట్టేశారు. ఒక్కో కోడి రూ.2,500 నుంచి రూ.10వేల వరకు ధర పలుకుతుందని పెంపకందారులు చెబుతున్నారు. వీటిల్లో పెట్టమర, నెమలి, కాకి డేగ, డేగ, రసంగి, పింగళి, పర్ల, పచ్చకాకి వంటి అనేక రకాల పందెం కోళ్లు ఉండగా ఇందులో ఎక్కువగా కాకి డేగ, పెట్టమర, రసంగి, పచ్చకాకి రకాలను మాత్రమే ఇక్కడ పెంచుతున్నారు. రంగు, రకం, బరువును బట్టి ధర పలుకుతుంది. వీటి పెంపకానికి పెట్టుబడి భారీగానే ఉంటుంది. రాగులు, సద్దలు, బాదం పలుకులు, కోడి గుడ్లు ఇలా మొత్తం ఒక్కో కోడికి ఏడాదికి రూ.రెండు వేలకు పైగానే ఖర్చు పెడతామని పెంపంకందారులు చెబుతున్నారు. ఇలా బలవర్ధకమైన ఆహారంతో ఏడాదిలో 3 నుంచి 4 కిలోల బరువు వచ్చేలా చూస్తారు. బరువు ఇంతకు తక్కువైనా, ఎక్కువైనా అవి పందేలకు పనికిరావు. కొన్ని కోళ్లు పెరిగిన తర్వాత రోగాల బారిన పడి చనిపోతాయి. కోళ్ల పెంపకం ఇక్కడి వారికి ఉపాధిగా మారింది. చెరుకు కొట్టే పనులకు ఆంధ్రా ప్రాంతానికి వెళ్లిన ఇక్కడి కూలీలు పందెం కోళ్లను గ్రామానికి తెచ్చుకున్నారు. వలసకు వెళ్లగా ఇంటి వద్ద ఉన్న వారు ఈ కోళ్ల పెంపకాన్ని వ్యాపకంగా చేసుకొని దీనిని వ్యాపారంగా చేసుకుని డబ్బులు సంపాదించుకుంటారు. సంక్రాంతి సందర్భంగా ఏటా ఈ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో పందెం కోళ్లు ఆంధ్రా ప్రాంతానికి తరలుతాయి. ఒక్క పండుగ రోజుల్లోనే కాకుండా ఇతర పండుగలు, సాధారణ రోజుల్లోనూ ఆంధ్రా నుంచే పందెం రాయుళ్లు వచ్చి ఇక్కడి కోళ్లను కొనుగోలు చేస్తారు. ఒక్కో పందెం కోడి పెట్ట ఏడాదికి నాలుగు ఈతలలో అనేక గుడ్లు పెట్టినా.. అందులో 20 నుంచి 30 గుడ్లు పిల్లలుగా మారుతున్నాయి. వాటిని తిరిగి పొదిగిస్తున్నారు.

## అంగన్‌వాడీలతో పలుమార్లు చర్చించాం

### సమస్యలపై చిత్తశుద్దితో ఉన్నాం
### అయినా రాజకీయం చేస్తున్నరు
### ప్రభుత్వ సలహాదారు సజ్జల అసహనం

అమరావతి యదార్థవాది : అంగన్వాడీలతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. ఏప్రిల్, మేలో జీతాలు పెంచుతామని ప్రభుత్వం చెప్పింది. అయితే అదే విషయాన్ని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని అంగన్వాడీలు పట్టుబట్టారు. అలా చేస్తేనే సమ్మె విరమిస్తామని తేల్చి చెప్పారు. కానీ అందుకు ప్రభుత్వం ససేమిరా అన్నట్లు తెలుస్తోంది. దీంతో అంగన్వాడీల సమ్మె కొనసాగనుంది. ఈ విషయంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం మూడు దఫాలుగా అంగన్‌వాడీలతో చర్చించిందని సమస్యలు పరిష్కరించే ఉద్దేశం ఉంది కాబట్టే చర్చలు జరిపామని సజ్జల అన్నారు. శుక్రవారం సాయంత్రం మూడో దఫాలో మంత్రి వర్గంతో అంగన్వాడీ కార్మికులు, సంఘాలు చర్చలు జరిపాయని అన్నారు. అంగన్ వాడీల డిమాండ్లలో కొన్నింటిని నెరవేరుస్తామని చెప్పామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం జగన్ నెరవేర్చారని ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే జీతాలు పెంచామని అన్నారు. వచ్చే జూలైలో జీతాలు పెంచుతామని చెప్పామని అన్నారు. ఈ సమ్మె వెనుక పక్కా రాజకీయ ఎజెండా ఉందని సజ్జల అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఎజెండా వల్ల అంగన్వాడీలు నష్టపోతారని అన్నారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల పట్ల ఎప్పుడూ పోలీసులు దురుసుగా ప్రవర్తించలేదని. గర్భిణీలు, పసి బిడ్డలకు ఇబ్బంది కలగకూడదనే ఎస్మా పరిధిలోకి వారి సేవలను తెచ్చామని సజ్జల స్పష్టం చేశారు. అంగన్‌వాడీలు విధుల్లో చేరాలని ప్రభుత్వం తరపున కోరారు. ఇక వారు విధుల్లో చేరకపోతే ప్రభుత్వ అవసరాల కోసం కొత్తవారిని రిక్రూట్‌మెంట్ చేసుకోవాల్సి ఉంటుందని సజ్జల అన్నారు.



మొదటిపేజీ తరువాయి...

ఆయన వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. శంకరాచార్యులు, మఠాధిపతులు కొంతమంది రామమందిర ప్రతిష్ఠకు దూరంగా ఎందుకు ఉంటున్నారో బండి సంజయ్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధిస్తామని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లాంటి వారు బరిలోకి దిగినా 13–14 స్థానాల్లో సునాయాసంగా గెలుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో పాజిటివ్ అభిప్రాయం మరింతగా బలపడుతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధి యజ్ఞం గతం కంటే మెరుగ్గా కొనసాగుతుందని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పక్రియ పారదర్శకంగా ఉంటుందన్నారు. రాజకీయ పక్షపాతం లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



ఆఫ్ఘనిస్థాన్‌పై 35 పరుగులు చేస్తే టీ20 క్రికెట్‌లో 12 వేల పరుగులు చేసిన తొలి భారతీయుడిగా, ప్రపంచంలో 4వ బ్యాట్స్‌మెన్‌గా రికార్డులకెక్కనున్నాడు. హాఫ్ సెంచరీల రికార్డు: ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీ చేస్తే, అతను క్రికెట్‌లో 50ంకిపైగా స్కోర్లు 100 సార్లు నమోదు చేసిన ప్రత్యేక రికార్డు జాబితాలో చేరతాడు. బంతుల రికార్డు: టీ20 క్రికెట్‌లో 9000 బంతులు ఎదుర్కొన్న రికార్డు సృష్టించే అవకాశం విరాట్ కోహ్లీకి ఉంది. ఆఫ్ఘనిస్థాన్‌పై 28 బంతులు ఎదుర్కొన్న కింగ్ కోహ్లి.. టీ20లో 9 వేల బంతులు ఎదుర్కొన్న 3వ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. మొత్తానికి పునరాగమనం మ్యాచ్‌లో విరాట్ కోహ్లి 3

## భీమవరానికి రఘురామ

మొదటిపేజీ తరువాయి...

నాలుగేళ్ల అనంతరం ఇక్కడికి వచ్చాను. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాకు ఎంతగానో సహకరించారు. మా నాన్నమ్మ చనిపోయినప్పుడు కూడా నేను మా ఊరు రాలేదు.. ఈ విషయం నన్ను ఎంతగానో బాధించింది' అని ఎంపీ రఘురామ తెలిపారు. 'దేవతలు ఎంత శక్తివంతం అయినా దుష్టశక్తులను అంతం చేయాలంటే త్రిమూర్తులు అవసరం పడింది. నేను అవకాశవాదిని కాదు. వైసీపీ అయిదేళ్లు అధికారంలో ఉంటుందని నాకు తెలుసు.. అయినా వైసీపీ వచ్చిన నాలుగు నెలల్లోనే వారి తీరు నచ్చక బయటకు వచ్చాను. అమరావతి రాజధాని నిర్ణయంపై సీఎం జగన్ మాట మార్చారు. అందుకే నా నిర్ణయం మార్చుకుని బయటకు వచ్చాను. నాపై కేసులకు సంబంధించి నేను వేసిన పిటీషన్‌పై జనవరి 25వ తేదీ తర్వాత సుప్రీంకోర్టులో హియరింగ్ జరిగే అవకాశం ఉంది. నా స్థాయిలో నేను పోరాటం చేస్తున్నానని తన తరపున లాయర్లు ప్రయత్నాలు చేస్తున్నారు.

## ముఖ్య అనుచరులతో మాగుంట మంతనాలు !!

విజయవాడ యదార్థవాది: : ఒంగోలులోని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కార్యాలయం వద్ద అభిమానుల హడావుడి కొనసాగుతూనే ఉంది.. ఇటీవలి వైసీపీలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మాగుంటను పరామర్శించేందుకు పలు నియోజకవర్గాల నుంచి తరలివస్తున్నారు పలువురు కార్యకర్తలు, అభిమానులు.. ఇక, విడివిడిగా ముఖ్య అనుచరులతో సమాలోచనలు చేస్తున్నారు మాగుంట.. మరోవైపు.. మాగుంట కార్యాలయానికి వచ్చి మర్యాద పూర్వకంగా కలిసి వెళ్లారు చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం.. కాసేపు కరణం బలరాంతో ఆంతరంగికంగా మాగుంట చర్చలు కొనసాగాయి.. కానీ, మాగుంట, కరణం భేటీలకు రాజకీయ ప్రాధాన్యత లేదంటున్నారు ఆయన ముఖ్య అనుచరులు..అయితే, ఇటీవలే మాగుంటకు సీటు లేదని స్పష్టం చేసింది వైసీపీ అధిష్టానం.. కానీ, మాగుంట సీటు కోసం మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి పట్టుబట్టారు.. అధిష్టానంతో చర్చలు జరిపారు.. ఐప్యాక్ ప్రతినిధులతో సమావేశమై చర్చించారు.. అయినా.. ఇప్పటి వరకు మాగుంట సీటుపై ఎలాంటి క్లారిటీ రాలేదు.. దీంతో.. వైసీపీలో సీటు ఇవ్వకుంటే ఏం చేయాలనే అంశంపై అనుచరులతో మాగుంట మంతనాలు జరుపుతున్నారట.. అనుచరులతో సమావేశాల అనంతరం.. ఎంపీ మాగుంట.. తన కుటుంబ సభ్యులతో కూర్చుని ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉందంటున్నారు.. వైసీపీ లేకుంటే పార్టీ మారే అవకాశం ఉందని.. టీడీపీ నేతలతో మాగుంట టచ్ లోనే ఉన్నారని ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది.

## అశ్లీల చిత్రాలు వ్యక్తిగతంగా చూడడం తప్పుకాదు

### మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు



మద్రాసు యదార్థవాది: సెల్ ఫోన్ లో చిన్నారుల అశ్లీల చిత్రాలు డౌన్ లోడ్ చేసి చూసినందుకు ఓ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి మద్రాస్ హైకోర్టు ముందు హాజరు పర్చారు. ఈ కేసులో మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసును విచారించిన న్యాయస్థానం వ్యక్తిగతంగా అశ్లీల చిత్రాలు చూడడం నేరం కాదని తెలిపింది. తనపై నమోదైన కేసును క్యాన్సిల్ చేయాలని కోరుతూ అంబత్తూరుకు చెందిన యువకుడు మద్రాస్ హైకోర్టుకు వెళ్లాడు. అయితే, ఈ కేసు విచారణకు రాగా.. కోర్టుకు హాజరైన యువకుడు తాను అశ్లీల సినిమాలు చూడడం నిజమే.. కాకపోతే తాను చూసినవి పిల్లలకు సంబంధించినవి కావని మద్రాస్ హై కోర్టుకు తెలియజేశాడు. ఈ వ్యసనం నుంచి బయటపడేందుకు కౌన్సెలింగ్ తీసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు సదరు యువకుడు న్యాయస్థానానికి చెప్పుకొచ్చాడు. వాదోపవాదాల ముగిసిన తర్వాత ఈ కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ ఉత్తర్వులు వెల్లడించారు. ఇక, అశ్లీల చిత్రాలను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వ్యక్తిగతంగా చూడడంలో ఎలాంటి తప్పు లేదని.. వాటిని ఇతరులకు షేర్ చేస్తేనే నేరమని హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. 1990లలోని యువత మద్యం, ధూమపానానికి ఎలా అలవాటయ్యారో, 2కే కిడ్స్ కూడా అలాగే పోర్న్ మూవీస్ లకు బానిసలుగా మారారు అని చెప్పారు. వారిపై అనవసరంగా నిందలు మోపడం ఆపేయలి.. ఆ అలవాటు నుంచి వారు బయటపడేందుకు అవసరమైన సలహాలు ఇచ్చేంత పరిణతి ఈ సమాజానికి రావాలని కోర్టు తెలిపింది. ముఖ్యంగా స్కూల్ స్థాయిలోనే వారికి ఇలాంటి వాటిపై అవగాహన కల్పించాల్సి ఉందని న్యాయమూర్తి ఆనంద్ వెంకటేష్ తెలిపారు.

## అచ్చంపేటలో దారుణ ఘటన

## వివాహిత అనుమానాస్పద మృతి..

## భర్తను కొట్టి చంపిన కుటుంబ సభ్యులు

అచ్చంపేట యదార్థవాది: నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో దారుణం చోటుచేసుకుంది. వివాహిత మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అందుకు ఆమె భర్తే కారణమంటూ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు భర్తను కొట్టి చంపారు. వివరాల్లోకి వెళ్తే మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న సింధు, నాగార్జునలు అచ్చంపేటలో జీవనం సాగిస్తున్నారు. గత కొన్ని నెలలుగా భార్యాభర్తలు మధ్య తరచూ గొడవపడుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో గత రాత్రి సింధు ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ముందుగా నాగర్ కర్నూల్ ఆస్పత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. ఆ తర్వాత హైదరాబాద్ కు తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించడంతో మార్గమధ్యలోని సింధు మృతి చెందింది.సింధు మరణించిన విషయం కుటుంబ సభ్యులు, బంధువులకు తెలవడంతో ఆగ్రహంతో సింధు భర్త నాగార్జునను అదుపులోకి తీసుకొన్నారు. కొంత దూరం వెళ్ళాక నాగార్జునపై తీవ్రంగా దాడి చేశారు. నీ వల్లే సింధు చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆగ్రహంతో అర్ధరాత్రి ఇనుపరాడ్లు, కర్రలతో ఆమనగల్ వద్ద నాగార్జున ను కొట్టిచంపారు. కల్వకుర్తి ఆసుపత్రిలో నాగార్జున మృతదేహం లభ్యమైంది.ప్రేమించి పెళ్లి చేసుకున్న సింధు, నాగార్జునలకు గడచిన కొద్దిరోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. అయితే కట్నం కోసం నాగార్జున వేధించారని సింధు కుటుంబ సభ్యుల ఆరోపిస్తున్నారు. పెళ్ళైన నాటి నుంచి తన కూతురిపై అనేక రకాల ఆంక్షలు పెట్టి చిత్రహింసలు పెట్టారని తెలిపింది. తన బిడ్డ మృతికి భర్త బంధువులు డాక్టర్ కృష్ణ, అతని భార్య కారణం అంటూ సింధు తల్లి కన్నీరుమున్నీరవుతోంది.

## మహాత్ముడి మాటలను గుర్తించండి: మల్లు రవి

హైదరాబాద్ యదార్థవాది: మహాత్మా గాంధీ చెప్పిన మాటలను 22వ తేదీన ప్రతి ఇంట్లో గుర్తు చేసుకోవాలని మాజీ ఎంపీ మల్లు రవి పిలుపునిచ్చారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాముడి గుడికి రాజీవ్ హయాంలోనే ఫౌండేషన్ వేశామని కోర్టు కేసుల కారణంగా కట్టలేదని చెప్పారు. తమ డిఎన్ఏ లోనే రాముడి సందేశం ఉందన్నారు. మహాత్మా గాంధీ ఏం చెప్పారో ఒక్కసారి ఆలోచన చేయాలని సూచించారు. 'రఘుపతి రాఘవ రాజారామ్ పతీత పావన సీతారాం' అని గాంధీ చెప్పిన విషయం గుర్తుచేస్తున్నామన్నారు.

రాజీనామా చేసేసి టీడీపీ, జనసేన పార్టీల్లో చేరడానికి ముహూర్తం ఫిక్స్ చేసుకుంటున్నారు. తాజాగా.. ఎంపీ బాలశౌరి వైసీపీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం మచిలీపట్నం ఎంపీగా ఆయన కొనసాగుతున్నారు.



సీఎం వైఎస్ జగన్ రెడ్డికి ఈయన అత్యంత ఆప్తుడు. సడన్‌గా ఎంపీ రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో తెగ చర్చ జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మచిలీపట్నం నుంచి ఎంపీగా వేరొక వ్యక్తిని బరిలోకి దింపడానికి హైకమాండ్ ప్రయత్నిస్తున్నట్లు ముందుగానే తెలుసుకున్న బాలశౌరి.. ఇలా రాజీనామా చేశారనే టాక్ నడుస్తోంది. అయితే.. బాలశౌరి ఎమ్మెల్యేగా బరిలోకి దిగాలని భావిస్తున్నారని అందుకే రాజీనామా చేశారని కూడా ప్రచారం జరుగుతోంది. మరోవైపు.. మచిలీపట్నం నుంచి ఎంపీగా పేర్ని నానిని బరిలోకి దింపాలని.. బాలశౌరికి పొమ్మనలేక హైకమాండ్ పొగబెట్టిందనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. కాగా.. పేర్ని నానికి-బాలశౌరికి గత కొన్నిరోజులు అస్సలు పడట్లేదన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ ఎన్నికల్లో తన కుమారుడు పేర్ని కిట్టును మచిలీపట్నం నుంచి బరిలోకి దింపుతున్నారు. ఇందుకే నానిని ఎంపీగా బాలశౌరి రాజీనామా చేశారని సమాచారం.

## పతంగులు ఎగరేసేప్పుడు జాగ్రత్త




హైదరాబాద్ యదార్థవాది: సంక్రాంతికి గాలిపటాలు ఎగురవేయడం ఆనవాయితీ. అయితే, పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ పరిధిలో ఓ బాలుడు పతంగులు ఎగరేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి షాక్ కు గురై ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైదానాలు, సువిశాల ప్రదేశాల్లో పతంగులు ఎగురవేయాలని.. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద గాలిపటాలు

## అయోధ్యలో భద్రత కట్టుదిట్టం

అయోధ్య: అయోధ్యలో జనవరి 22న జరగనున్న శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ట్రస్ట్ అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి దేశంలో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రముఖులు, భక్తులు అయోధ్యకు చేరుకోనున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు ఆలయం పరిసర ప్రాంతాల చుట్టూ డ్రోన్లు, 10 వేలకు పైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

## మొండితనంతో దేన్నీ సాధించలేం

### సామరస్యపూర్వంగా సమస్యను పరిష్కరించుకోండి

### అధికారిణిలకు సుప్రీం కోర్టు సూచన

### రోహిణి సింధూరి, రూపల కేసులో కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: ఇద్దరూ ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్నారు. మున్ముందు ప్రభావంతమైన భవిష్యత్ ఉంది. సామరస్యపూర్వంగా సమస్యను పరిష్కరించుకోండి. మొండితనంతో దేన్నీ సాధించలేం. పరిస్థితిని అర్థం చేసుకుని మీ వివాదానికి నెలలో ముగింపు పలకండి" అని %ఙూూ% రోహిణి సింధూరి, %ఙూూ% డి. రూపలకు సూచించింది సర్వోన్నత న్యాయస్థానం. ఉన్నత స్థానంలో ఉండి.. ఇలా గొడవలు పడి.. ఒకరినొకరు కించపరుచుకుంటూ.. సభ్య సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నారని న్యాయమూర్తి ఇరువురిని ప్రశ్నించారు. ఇలా బహిరంగ ఆరోపణల వల్ల ఎలా ఉపయోగం ఉండదన్నారు. అయితే రోహిణి సింధూరి మాత్రం పట్ట వీడలేదు. సోషల్ మీడియాలో తనను కించపరుస్తూ పెట్టిన పోస్టులు తొలగిస్తే సరిపోదన్నారు. తనను ఇబ్బంది పెట్టిందనందుకు సారీ చెప్పాల్సిందే అని పట్టుబట్టారు. దీంతో కేసు విచారణను మార్చి 15కు వాయిదా వేశారు న్యాయమూర్తి జస్టిస్ ఓకా. కన్నడనాట ఈ ఇద్దరు మహిళా సివిల్ సర్వీస్ అధికారులు మధ్య అప్పట్లో మాటల యుద్ధం నడిచింది. ఐఏఎస్ రోహిణి సింధూరికి వ్యతిరేకంగా ఐపీఎస్ డి. రూపా ముద్గిల్ ఫేస్‌బుక్‌లో తీవ్ర విమర్శలతో పలు పోస్టులు చేశారు. రోహిణి సింధూరి వ్యక్తిగత ఫొటోలను పోస్ట్ చేసి ఆమె పాల్పడుతున్న అక్రమాలు ఇవీ అని పలు ఆరోపణలను గుప్పించారు. రోహిణిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా ఇద్దరు ఉన్నతాధికారులు పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో ఇష్యూ హాట్‌టాపిక్ అయ్యింది. ఐపీఎస్ రూపా ముద్గల్ తన ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై ఐఏఎస్ రోహిణి సింధూరి మండిపడ్డారు. దీనిపై న్యాయపోరాటం చేస్తానన్నారు. ఫొటోలను బయటపెట్టడం, నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా రూపా తనపై దుష్ప్రచారం సాగిస్తోందని ఆమె ధ్వజమెత్తారు. రూపా ముద్గల్ మతి స్థిమితం కోల్పోయిందని రోహిణి మండిపడ్డారు. రూపా ఎప్పుడూ వార్తల్లో ఉండాలనే తపనతో ఈ విధంగా వ్యవహరిస్తోందన్నారు. ఆమె మానసిక రోగానికి చికిత్స తీసుకోవాలని సెటైర్ వేశారు రోహిణి. దీంతో పాటు కోర్టును ఆశ్రయించారు.

యి. 15 వేల జీవన భృతి ఇవ్వాలని



డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా డిగ్రీ కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్ల ఆటల పోటీలను హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆటోకార్మికులు కొన్ని రోజులుగా నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఒకరికి మంచి చేస్తూ ఇంకొకరి ఉసురు పోసుకోవద్దని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమే అయినప్పటికీ.. బస్సులు దొరక్క ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మారుమూల గ్రామాలకు మరిన్ని బస్ సౌకర్యాలు పెంచాలని తెలిపారు. ఆటో కార్మికులకు నెలకు 15వేల జీవన భృతి కల్పించాలని, లేదంటే వారు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని వెల్లడించారు. ఆటోవాలలా జీవితంలో పండుగ వాతావరణం కనుమరుగైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ బాధలు గట్టెక్కుతాయని అనుకున్నారని, కానీ వచ్చిన వారం రోజులకే ఇలా రోడ్డున పడతామని అనుకోలేదంటు న్నారని వ్యాఖ్యానించారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద ఆటో డ్రైవర్లను ప్రభుత్వం నడిరోడ్డుపై వదిలేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు.వారి సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తామని అన్నారు. దాదాపు 1480 మంది ఆటో డ్రైవర్లకు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారని.. వీరికి ఆటల పోటీలు నిర్వహించడం రాష్ట్రానికే ఆదర్శమని పేర్కొన్నారు. పట్టణానికే వారు బ్రాండ్ అంబాసిడర్లని.. సిద్దిపేటకు వచ్చే అతిథులను గౌరవ మర్యాదలతో గమ్య స్థానాలకు చేరుస్తున్నారని కొనియాడారు. అప్పుడప్పుడూ ఆటలు ఆడడం ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని చెప్పారు. సిద్ధిపేట స్పోర్ట్స్ హబ్ గా మారిందని అన్నారు. ఒకరికి మంచి చేయాలనే ఉద్దేశంతో.. వేరొకరి కడుపు కొట్టొద్దని హరీష్ రావు ప్రభుత్వానికి సూచించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మంచి కార్యక్రమమే అయినా.. ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని వారిని ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో 6 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులు, ఆరోగ్యానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే, ఉచిత బస్సు ప్రయాణం వల్ల రద్దీ పెరిగిందని మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం పెంచాలని కోరారు.

## పోలీసులు అదుపులో చైన్ స్నాచర్

నల్లగొండ: నల్లగొండ జిల్లాలో చైన్ స్నాచర్ ఘటన సంచలనం రేపిన విషయం తెలిసిందే. స్కూటీలో ఇద్దరు కలిసి ఓ మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసు దొంగలించి అక్కడి నుంచి పరారైన దృష్యాలు సీసీ టీవీలో రికార్డు కావడంతో ఈ వార్త వైరల్ గా మారింది. కొందరు వీరిని పట్టుకునేందుకు ప్రయత్నించగా జెట్ స్పీడ్ లో స్కూటీపై పరారైన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. బైక్ నెంబర్ సహాయంతో ఫోన్ నెంబర్ ను తెలుసుకుని చాకచక్యంగా వారిని అదుపులో తీసుకుని దొంగతనం చేసింది లవర్స్ కాదని.. నిందితులిద్దరు భార్యభర్తలని గుర్తించారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ చైన్స్ స్నాచర్ కు పాల్పడిన వారు ఇద్దరూ భార్య భర్తలుగా గుర్తించారు. హైదరాబాద్ లోని సంతోష్ నగర్ కు చెందిన వెంకటేష్ గా పోలీసులు గుర్తించారు. దొంగతనం చేసిన బంగారాన్ని తాకట్టు పెట్టి నగదు రూపంలోకి చైన్ స్నాచర్లు మార్చుకున్నట్లు తెలిపారు. నిన్న సునీత అనే మహిళను లిఫ్ట్ పేరుతో కొద్ది దూరం స్కూటీపై ఎక్కించుకొని వెళ్లిన జంట.. సునీత మెడలో ఉన్న ఏడు తులాల మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయారు. స్థానికులు వెంబడించడంతో.. అక్కడి నుండి హైదరాబాద్ కి పారిపోయారు. సంతోష్ నగర్ వద్ద స్కూటీ పై పారిపోతున్న జంటను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడ్డ ఇద్దరు వెంకటేష్, అతని భార్య గా పోలీసులు గుర్తించారు. వ్యసనాల అలవాటై చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన తర్వాత.. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేకంగా మూడు బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. బండి నెంబర్ ఆధారంగా ఫోన్ నెంబర్ గుర్తించారు. అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ద్వారా నిందితులను ట్రేస్ చేసిన పోలీసులు నిందితులను అదుపులో తీసుకున్నారు. ఇంకా ఎక్కడైన దొంగతనానికి పాల్పడ్డారా? అనే దానిపై ఆరా తీస్తున్నారు.

## బాలుడి ప్రాణం తీసిన పతంగి

హైదరాబాద్: సంక్రాంతి పండుగ సెలవుల్లో ఓ కుటుంబంలో తీరని విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌తో 11 ఏళ్ల బాలుడు తనిష్క్ మృతిచెందాడు. సంక్రాంతి సెలవులు కావడంతో గాలి పటాలు ఎగుర వేయడానికి తన ముగ్గురు స్నేహితుల తో కలిసి మిద్దె మీదకు వెళ్లాడు. ఈ క్రమంలో గాలిపటం విద్యుత్ వైర్లకు తగిలి కరెంట్ షాక్‌తో బాలుడు అక్కడే కుప్పకూలిపోయాడు.




## సార్వత్రిక ఎన్నికలపైనే నజార్..!

హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత భారత రాష్ట్ర సమితి రకరకాలుగా ఓటమిపై విశ్లేషణ చేసుకుంటుంది. కార్యకర్తలనుంచి అభిప్రాయాలను తీసుకుని.. వాటికి అనుకూలంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవాలని భావిస్తోంది. రకరకాలుగా స్థానిక నేతలు కార్యకర్తలు ఓటమికి గల కారణాలను అధిష్టానం ముందు ఉంచుతున్నారు. వరుసగా జరుగుతున్న పార్లమెంటు సమీక్ష సమావేశాల్లో ఒకరకంగా అధిష్టానాన్ని కార్యకర్తలు నిలదీస్తున్నట్లు కనిపిస్తోంది. అందులో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చడం కూడా ఇబ్బంది కలిగించిందని చెప్పుకొచ్చారు కార్యకర్తలు. ప్రజలు తెలంగాణ పదాన్ని తొలగించడం అంగీకరించలేకపోయారని అంటున్నారు. అంతేకాదు తెలంగాణ ఉద్యమ పార్టీ ఇతర రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు సొంత రాష్ట్రంలో పార్టీని నిర్లక్ష్యం చేసిందని కొంతమంది కార్యకర్తలు నిర్మొహమాటంగా అధినాయకత్వం ముందే తమ బాధను వెళ్ళబోసుకున్నారట. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న బీఆర్ఎస్, ఇతర రాష్ట్రాలలో పోటీ గురించి మాత్రం మాట మాట్లాడటం లేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2022, 2023 సంవత్సరాల్లో మహారాష్ట్రపై ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. నాగ్‌పూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాలయాలు కూడా ప్రారంభించింది. నాలుగు బహిరంగ సభలు కూడా పెట్టారు. ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ తోట చంద్రశేఖర్‌ను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి పార్టీని అక్కడ కూడా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. మధ్యప్రదేశ్, కర్ణాటకలోనూ పార్టీని విస్తరించేందుకు ప్లాన్ చేశారు. జాతీయ పార్టీగా అవతరింప చేసేందుకు ఢిల్లీలోనూ సొంత కార్యాలయాన్ని నిర్మించారు. కానీ రాష్ట్రంలోనే అధికారం కోల్పోయిన పరిస్థితుల్లో పూర్తి ఫోకస్ తెలంగాణలోనే పెట్టాలని బీఆర్ఎస్ అధి నాయకత్వం ఇప్పుడు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే మహారాష్ట్ర నుంచి కొంతమంది నేతలు తెలంగాణ భవన్‌కు వచ్చి వెళ్తున్న వారికి ఎలాంటి హామీ అధినేత నుంచి లభించడం లేదట. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతలు, ఒక్కొక్కరుగా టీడీపీ కండువా కప్పుకుంటున్నారట. ఎన్నికల దగ్గర పడుతున్న కొద్దీ అక్కడక్కడా ఉన్న ఇతర రాష్ట్ర కమిటీలు పోటీకి దూరంగా ఉంటే పార్టీలో కొనసాగుతారా లేదా అనేది తెలియని పరిస్థితి నెలకొంది. నిజానికి ఇతర రాష్ట్రాల్లో పోటీపై అధినేత కేసీఆర్ కూడా ఎలాంటి సూచనలు ఇవ్వలేదని తెలుస్తోంది. గతంలో చేసిన ప్రయత్నాన్ని మధ్యలో వదిలేసినట్లేనా.. లేక ఇప్పుడు అధికారానికి దూరంగా ఉన్నారు కాబట్టి మొదట తెలంగాణపైనే పూర్తిగా ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారా..? పార్లమెంటు ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు ఆయా రాష్ట్రాల్లో యాక్టివ్ అవుతారా అనేది చూడాలి..!

## పాకిస్థాన్‌లో బ్యాట్ సింబల్ గుర్తు కేటాయింపుపై వివాదం

పెషావర్: పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ)కు బ్యాట్ గుర్తు కేటాయింపు వివాదంపై ఆ దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం విధుల్లో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోదని పాకిస్థాన్ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ క్వాజీ ఫయాజ్ ఇసా తెలిపారు. పార్టీలో సంస్థాగత ఎన్నికలు నిర్వహించనందున పీటీఐకి ఎన్నికల గుర్తు బ్యాట్‌ను కేటాయించేందుకు ఎన్నికల సంఘం నిరాకరించింది. దీనిపై రాజకీయ దుమారం చెలరేగుతుంది. ఇక, పీటీఐ పెషావర్ హైకోర్టును ఆశ్రయించడంతో ఊరట లభించింది.ఇక, ఎన్నికల సంఘం నిర్ణయాన్ని పెషావర్ హైకోర్టు తప్పు పట్టింది. బ్యాట్ గుర్తును పునరుద్ధరించాలంటూ ఇటీవలే ఆదేశాలు ఇచ్చింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఎన్నికల సంఘం (ఈసీ) సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



పండుగను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు వేసి, చెరుకు గడలను ఏర్పాటు చేసి అందులో పొంగల్ తయారు చేశారు. రకరకాల పూలతో ఇంటిని అందంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసినంతరం తెలంగాణ ప్రజలకు సంక్రాంతి, పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కాంక్షించారు. ఈ సారి సంక్రాంతి వేడుకలు పూర్తైన వారం రోజులకు అయోధ్యలోని శ్రీరాముని మందిరం ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందన్నారు. అందుకే ఈ ఏడాది సంక్రాంతి ప్రత్యేకం అన్నారు. త్వరలో రామ్ మందిర్?కి సంబంధించిన తెలుగు, హిందీ పాటలను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా తన ఢిల్లీ పర్యటన గురించి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి పండుగ వేడుకల నేపథ్యంలో ఢిల్లీ వెళ్తున్నానన్నారు. ఇది రాజకీయ పరమైన పర్యటన కాదని స్పష్టం చేశారు. దీనికి కారణం గతంలో ఆమె ఢిల్లీ పర్యటించినప్పుడు లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా తమిళనాడు నుంచి పోటీ చేయనున్నట్లు వచ్చాయి. వాటన్నింటినీ తమిళి సై కొట్టిపరేశారు. అవన్నీ ఉత్తి వదంతులే అని వివరించారు. అలాంటివి ఏవైనా ఉంటే ముందుగానే తెలియజేస్తానన్నారు.

## 4% పెరిగిన చమురు ధరలు

న్యూఢిల్లీ: పశ్చిమదేశాలు, హౌతీ రెబెల్స్ దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఎర్ర సముద్రంలో వాణిజ్యనౌకలను హౌతీలు లక్ష్యంగా చేసుకుంటున్న నేపథ్యంలో చమురు సహా అన్ని సరుకుల రవాణాకు తీవ్ర విఘాతం కలిగింది. హౌతీలను నిలువరించే లక్ష్యంతో అమెరికా, బ్రిటన్ యెమెన్‌లో వారి స్థావరాలపై ప్రతి దాడులు చేశాయి. పశ్చిమదేశాల సైనిక చర్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ మద్దతు ఉన్న హౌతీలు హూంకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఏడాదిలో తొలిసారిగా చమురు ధరలు 4% పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్ 80.71 డాలర్లకు చేరింది. ముమ్ముందు ఇవి ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. ముడి చమురు బ్యారెల్‌కు 10 డాలర్లు, సహజవాయువు ధర 25% మేర పెరగొచ్చని చమురు రంగ నిపుణులు అనుమానిస్తున్నారు. అమెరికా వెస్ట్ టెక్సాస్ క్రూడ్ ధర 2.79 శాతం పెరిగి బ్యారెల్ 74.03 డాలర్లకు చేరింది. ద్రవ్యోల్బణం ఇటీవల తగ్గుముఖం పడుతుండటంతో పలు దేశాలు ఊపిరి తీసుకుంటున్నాయి. ఈ దశలో చమురు ధరల పెరుగుదలతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. క్రూడాయిల్ ధరలు పెరిగితే ఆ ప్రభావం అంతటా ఉంటుంది. ఎర్రసముద్రం ద్వారా వర్తక, వాణిజ్యం ఎంతో కీలకం. సముద్ర వాణిజ్యంలో 30 శాతం ఈ మార్గం గుండానే జరుగుతోంది. ఎర్రసముద్రం మీదుగా 14 ట్రిలియన్ డాలర్ల విలువైన సరుకు రవాణా సాగుతోంది. పశ్చిమాసియా, యూరప్ మధ్య వర్తక, వాణిజ్యానికి అతి దగ్గర సముద్ర మార్గం ఇదే. ఇంగ్లిష్ చానెల్, పనామా కాల్వ తర్వాత అత్యంత బిజీగా ఉండే రూట్ కూడా ఇదే. 2021లో సూయిజ్ కెనాల్ మూతపడినప్పుడు అంతర్జాతీయంగా 9.6 బిలియన్ డాలర్ల విలువైన సరుకు రవాణా నిలిచిపోయింది. ఇప్పుడు ఎర్రసముద్రంలో అలజడుల కారణంగా నౌకలు తమ మార్గాన్ని మళ్లించుకుంటున్నాయి. ఎర్రసముద్రం దక్షిణాన ఉన్న బాబ్ అల్-మండేబ్ జలసంధి గుండా రవాణాను నిలిపివేస్తున్నట్లు డానిష్ ఆయిల్ ట్యాంకర్ గ్రూప్ టార్మ్ ప్రకటించింది. మదరా సిల్వర్, హాఫినియా థేమ్స్, ట్రీ స్పిరిట్, ఫ్రంట్ ఫ్యూజన్, గమ్సనోరో తదితర ఆయిల్ ట్యాంకర్లు కూడా మార్గాన్ని మళ్లించుకోవడమో, రవాణాను నిలిపివేయడమో చేశాయి. దూరాభారం కారణంగా సరుకుల ధరలు పెరుగుతాయి. దీనికి చమురు ధరల పెరుగుదల తోడు అయితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

## పులుల మృతికి విషప్రయోగమే కారణం నిర్ధారించిన పోలీసులు



కాగజ్‌నగర్: కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా.. కాగజ్ నగర్ కారిడార్ లో పులులు మృతి చెందిన వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. దరిగాం అటవీ ప్రాంతంలో పులి మరణానికి.. రెండిటి మధ్య జరిగిన ఆధిపత్య పోరు కారణం కాదని.. ఎవరో మాటు వేసి మందు పెట్టి రెండు బెబ్బులను హతమార్చారని తేలడంతో సంచలనంగా మారింది. ఈ క్రమంలోనే ఎన్టీసీఏ, పీసీసీఎఫ్ చీఫ్ ఆర్ఎం డెబ్రియాల్ రంగంలోకి దిగి విచారణ చేపట్టడంతో అసలు గుట్టు రట్టైంది. ఇక ఈ కేసులో విష ప్రయోగానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించగా.. తల్లిదండ్రుల హామీతో మరో మైనర్ బాలుడిపై నిఘా ఉంచి.. వదిలిపెట్టినట్టు సమాచారం అందుతుంది. కాగా ఇప్పటికే పులులు చనిపోయింది పశువు మాంసం తినడం కారణంగానేనని ఆ పశువు చనిపోయాక దానిపై గడ్డి మందు చల్లి, విషగుళికలు కలిపారని.. అందువల్లే పులులు హతమయ్యాయని అధికారుల విచారణలో తేలింది. అయితే చనిపోయింది రెండు పులులే అయినా.. మరో రెండు పులులు మిస్ అవడంతో.. ఈ వ్యవహారం మరింత తీవ్ర రూపం దాల్చింది. దీంతో కనిపించకుండా పోయిన ఆ రెండు పులుల ఆచూకీ కోసం హైలెవల్ సర్చ్ ఆపరేషన్ ను అటవీ శాఖ అధికారులు చేపడుతున్నారు. ఆరు డివిజన్ల పరిధి లోని అటవీ శాఖ సిబ్బంది దరిగాం అడవిని జల్లెడ పడుతూ పులి జాడ కోసం వెతుకులాడుతున్నారు.

## నాలుగోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టమెంట్ (ఈడీ) మరోసారి విచారణకు హాజరు కావలని నాల్గవ సారి నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈ నెల 18 న హాజరు కావాలని ఈడీ పేర్కొంది. గతంలో కేజ్రీవాల్ విచారణకు హాజరవ్వాలని ఈడీ మూడు సార్లు సమన్లు జారీ చేసింది.




విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్' సినిమా సంక్రాంతి స్పెషల్‌గా శనివారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చింది. మొదటి నుండి ఈ సినిమాపై పాజిటివ్ వైబ్సే ఉన్నాయి. సంక్రాంతికి భారీ పోటీ ఉన్నప్పటికీ కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో మేకర్స్ సంక్రాంతి బరిలోకి 'సైంధవ్'ని దింపారు. ట్రైలర్‌లోనే స్టోరీ మొత్తం చెప్పేసినా.. సినిమా వెంకీ కెరీర్‌లోనే ది బెస్ట్ అని చెప్పుకునే కంటెంట్ ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను మొదటి నుండి చెబుతూ వస్తున్నారు. శైలేష్ చెప్పినట్లే ఈ సినిమాలో కంటెంట్ బాగుందని, వెంకటేష్ కెరీర్‌లోనే ది బెస్ట్ చిత్రం అవుతుందని.. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లు సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అవుతున్నారు. నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా 'సైంధవ్' రివ్యూస్ డిఫరెంట్‌గా చూపారు. వెంకీమామ ఇంతకు ముందు సినిమాలతో పోల్చితే 'సైంధవ్' బెటర్ స్టోరీ. ముఖ్యంగా రైట్స్ చాలా బాగున్నాయి. ఈ సంక్రాంతికి పైసా వసూల్ సినిమా ఇది అంటూ ఓ నెటిజన్ ఈ సినిమాకు 5కి 3 రేటింగ్ ఇచ్చారు. కంగ్రాచ్యులేషన్స్ వెంకీమామ. నా గుండెల్లో ఎప్పుడూ నువ్వే ఉంటావ్.. వెంకీ 75 సైంధవ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టేశామ్. థ్యాంక్యూ శైలేష్ కొలనుగారు.. అంటూ ఓ నెటిజన్ నిర్మాణ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. స్టాఫ్ అదిరింది. వెంకీమామ అదరగొట్టాడు. సెకండాఫ్‌లో ÷ట్స్ అయితే మాములుగా లేవు. ఇందులో ఉన్న ఎమోషనల్ సీన్స్‌కి ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతారు. వెంకటేష్ వన్ మ్యాన్ షో. శైలేష్ కొలను ఫ్యాన్ బాయ్ డైరెక్షన్ అంటే ఇలా ఉండాలి అంటూ ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. ఇప్పుడే సైంధవ్ చూశాను. యావరేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్. వెంకటేష్ చాలా బాగా చేశారు. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ చాలా బాగుంది. మొత్తంగా అయితే సినిమా వేరే లెవల్. నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ సినిమాకి సర్‌ప్రైజ్ ప్యాకేజ్ అంటూ ఓ నెటిజన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్రాంతికి వెంకటేష్ హిట్ కొట్టడం మాములే. 5 సంవత్సరాల తర్వాత మళ్లీ సంక్రాంతికి వచ్చాడు హిట్ కొట్టాడు. శైలేష్ కొలను ఈ వెంకీ 75తో మళ్లీ వెంకటేష్‌లోని మాస్ చూపించావ్. డిజప్పాయింటింగ్ యాక్షన్ థ్రిల్లర్ అంటూ ఓ నెటిజన్ 2.75 రేటింగ్ ఇచ్చారు. అంతేకాదు ఈ సినిమాకు పాజిటివ్, నెగిటివ్స్ ఏంటో కూడా చెప్పుకొచ్చారు. వెంకటేష్ అభినయం, కొన్ని యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకు ప్లస్‌లు అని.. ఫ్లాట్ నేరేషన్, సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, బోర్ కొట్టించే స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మైనస్‌లని తెలిపాడు. ఇలా కొందరు పాజిటివ్‌గానూ, మరికొందరు నెగిటివ్‌గానూ సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ఓవరాల్‌గా అయితే మిక్స్‌డ్ టాకే వినబడుతోంది. మరి ఈ సినిమా హిట్టా ఫ్లాపా అనేది కాసేపట్లో వచ్చే రివ్యూలో తెలుసుకుందాం. వెంకీ ల్యాండ్ మార్క్ ఫిల్మ్ అయిన ఈ 'సైంధవ్'ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.




నేడు విడుదల కాబోతున్న నాగ్ మూవీ 'చాలా విరామం తర్వాత నేను నటించిన మాస్ సినిమా ఇది. నా గత చిత్రాలతో పోల్చితే యాక్షన్ ఘట్టాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సంక్రాంతి సీజన్‌లో పర్‌ఫెక్ట్ మూవీ అని చెప్పొచ్చు' అన్నారు అగ్ర హీరో నాగార్జున. ఆయన నటించిన తాజా చిత్రం 'నా సామిరంగ'. విజయ్ బిన్నీ దర్శకుడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా నాగార్జున పాత్రికేయులతో ముచ్చటిస్తూ పంచుకున్నారు. కేవలం 35 రోజుల్లోనే పూర్తయిన నా చిత్రాలు చాలానే ఉన్నాయి. 'నా సామిరంగ' 72 రోజులు పాటు షూటింగ్ జరుపుకుంది. నేను అరవై రోజుల పాటు పనిచేశాను. అయితే షూటింగ్ డేట్ మొదలుకొని రిలీజ్ డేట్ వరకు పక్కా ప్రణాళికతో వేగంగా పూర్తి చేసిన సినిమా మాత్రం ఇదే. మలయాళ మూల కథకు తెలుగు నేటివిటీకి అనుగుణంగా చాలా మార్పులు చేసి ఈ సినిమాను తెరకెక్కించాం. ముగ్గురు మిత్రుల స్నేహబంధం చుట్టూ కథ నడుస్తుంది. ఇందులో ప్రేమ, త్యాగం, నమ్మకం..ఇలా అన్ని అంశాలుంటాయి. హృదయాన్ని కదిలించే ఎమోషన్స్‌తో కూడిన అద్భుతమైన కథ అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ.. ఈ మూడు రోజుల్లో జరిగే కథ ఇది. 1980 నేపథ్యంలో నడుస్తుంది. తెరపై సంక్రాంతి పండగను చూస్తున్న అనుభూతి కలుగుతుంది. కథాంశం తగినట్లు సంక్రాంతి రోజున విడుదల కావడం ఆనందంగా ఉంది. సినిమాలో నా పాత్ర పేరు కిష్టయ్య. అతను స్నేహం కోసం ఎంతవరకైనా వెళ్తాడు. హీరోయిన్ ఆషికా రంగనాథ్‌తో నాకో ప్రేమకథ కూడా ఉంటుంది. దర్శకుడు విజయ్ బిన్నీ కొరియోగ్రాఫర్ కావడం వల్ల పాటలోనే కథను చెప్పే మంచి నేర్పు ఉంది. ఆయనలోని ఈ ప్రతిభ నచ్చే దర్శకుడిగా అవకాశమిచ్చాను. నా స్నేహితులుగా అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరిచారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. ఈ నెలాఖరులో షూటింగ్ మొదలవుతుంది. ఆ తర్వాత కొత్త దర్శకుడితో యాక్షన్ సినిమా చేయబోతున్నా. 'పఠాన్' తరహాలో సాగే డిఫరెంట్ యాక్షన్ జోనర్ చిత్రమది.

# రాచరికంలో భయపెట్టేలా సీన్స్

విజయ్ శంకర్ అప్సరా రాణి హీరోహీరోయిన్లుగా చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రూపుదిద్దుకుంటోన్న సినిమా'రాచరికం'. ఈశ్వర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గానే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌ని మేకర్స్ వదిలారు. హీరోయిన్ అప్సరా రాణి పుట్టిన రోజు జనవరి 12 సందర్భంగా ఈ సినిమా నుండి ఆమెకు సంబంధించిన స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే ఇప్పటి వరకు గ్లామర్‌కే పరిమితమైన అప్సరా రాణికి ఇందులో అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. కాళీ మాత ఉగ్ర రూపం దాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసి మొదలైతే ఎలా ఉంటుందో ఈ పోస్టర్‌లో అప్సరా రాణి అలా ఉన్నారు. ఈ పోస్టర్‌తో ఒక్కసారిగా సినిమాపై అంచనాలు పెంచేశారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్ వస్తాయని చిత్రయూనిట్ అంటోంది. విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ బాష, రూపేష్ మర్రాపు,




ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తోన్న ఈ సినిమాకు వెంగి సంగీతాన్ని అందిస్తుండగా ఆర్య సాయి కృష్ణ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం అప్సరా రాణికి సంబంధించిన ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు కూడా పాజిటివ్‌గా స్పందిస్తుండటం విశేషం

# కమల్ మరో సినిమాతో రెడీ

ఉలగనాయగన్ కమల్ హాసన్ మరో సినిమాకు సైన్ చేశారు. చాలా గ్యాప్ తర్వాత వచ్చిన 'విక్రమ్' సినిమా కమల్ హాసన్‌లో ఎనర్జీని నింపడంతో ఇక వరసగా సినిమాలు చేస్తానని ప్రకటించిన ఈ యూనివర్సల్ స్టార్ చెప్పినట్లుగానే వరసగా సినిమాలు చేసేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం దిగ్గజ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్‌లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్ స్టర్ యాక్షనర్ 'థగ్ లైఫ్' చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటోంది. మరోవైపు కమల్ హాసన్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు సంబధించిన ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్‌లు అన్బరివ్(అన్బుమణి, అరివుమణి) దర్శకత్వం వహిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని కమల్ హాసన్ తెలియజేస్తూ 'ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్‌లో దర్శకులుగా చేరడం గర్వంగా ఉంది. మాస్టర్స్ అన్బరివ్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌కి తిరిగి స్వాగతం' అని ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.



యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక



# ఆణిముత్యం..వరుకోలు.. "జాతీయ సేవా రత్న" పురస్కారానికి ఎంపిక.



సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలం, రామనిపట్ల గ్రామానికి చెందిన విద్యావేత్త ప్రముఖ న్యాయవాది మాజీ సర్పంచ్ (భర్త), ప్రముఖ సంఘ సేవకులు వరుకోలు రాజలింగం "జాతీయ సేవ రత్న-2024" పురస్కారానికి ఎంపికయ్యారు. హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు కమిటి ప్రకటించింది. ఈ అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ వెల్లడించి ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని కార్యాలయంలో అందజేశారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా కవులు కళాకారులు రచయితలు స్వచ్ఛంద సంస్థలు ప్రముఖ సంఘ సేవకులకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వచ్చేనెల 11న బహుజన రైటర్స్ ఏడవ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్లో ఈ సేవారత్న పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో వరుకోలు రాజలింగంకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కేరళ కర్ణాటక పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 600కు పైగా ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్కు హాజరవుతున్నారని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఎంత గొప్పగా జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సేవకు మారుపేరుగా వరుకోలు రాజలింగం చెప్పవచ్చుని అన్నారు. ఆయన చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు అనేకం ఉన్నాయని ముఖ్యంగా విద్యార్థులకు ఆపదలో ఉన్నవారికి అనారోగ్యంతో బాధపడుతున్న వారికే కాకుండా రక్తదానం సేంద్రీయ వ్యవసాయం రైతులకు న్యాయసలహాలు తదితర ఎన్నో అంశాల్లో తన సేవానిరతిని వరుకోలు రాజలింగం చాటుకున్నారు. నిరుపేదలు ఎందరికో చదువుతో పాటు వారిని ప్రయోజకులుగా చేస్తూ అంతేకాక తన శ్రీమతిని సర్పంచ్ గా గెలిపించుకొని ఆమె పేరిట కూడా తాను ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టరని పత్రిక ప్రకటనలు తెలిపారు

# రాఖీ సావంత్ పిటిషన్ కొట్టివేత




రాఖీ సావంత్ చిక్కుల్లో పడింది. ఆమె దరఖాస్తు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. ముంబైలోని దిందోషి కోర్టు ఆ పిటీషన్‌ను కొట్టిపారేసింది. జనవరి 8వ తేదీన జరిగిన విచారణలో అదనపు సెషన్స్ జడ్జి శ్రీకాంత్ వై భోంసలే ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారమే ఆ ఆర్డర్‌కు చెందిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. తన ప్రైవేటు వీడియోలను రాఖీ సావంత్ లీక్ చేసినట్లు ఆమె మాజీ భర్త అనిల్ దురానీ కోర్టులో కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఐటీ చట్టంలోని సెక్షన్ల ప్రకారం సావంత్‌పై అంబోలీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# కల్కి మూవీపై భారీ అంచనాలు




ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణ దశ నుంచే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. భారతీయ పౌరాణిక ఇతిహాసాల స్ఫూర్తితో ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికాపదుకోన్ వంటి అగ్ర తారలు ఈ సినిమాలో భాగం కావడంతో దేశ వ్యాప్తంగా క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రకటించింది. ఈ సందర్భంగా శకొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'మే నెల 9వ తేదీ మా సంస్థకు సెంటిమెంట్. మేము తెరకెక్కించిన 'జగదేకవీరుడు అతిలోక సుందరి' 'మహానటి' 'మహర్షి' చిత్రాలు అదే తేదీన విడుదలైన అపూర్వ ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్నాయి. ఆ సెంటిమెంట్‌ను పునరావృతం చేస్తూ 'కల్కి' చిత్రాన్ని వేసవిలో విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నాం' అన్నారు. కొద్ది మాసాల క్రితం విడులద చేసిన ఈ చిత్ర టీజర్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది.

# విడుదలకు సిద్ధంగా తంత్ర చిత్రం




అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ముఖ్యపాత్రల్లో నటించిన సినిమా 'తంత్ర'. ఫస్ట్ కాపీ మూవీస్, బీ ద వే ఫిల్మ్స్, వైజాగ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై చిత్రీకరించిన ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను కథానాయిక పాయల్ రాజ్‌పుత్, అనసూయ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. 'గతంలో ఎన్నో అద్భుతమైన పాటలు పాడిన అనురాగ్ కులకర్ణి గారు ఈ సాంగ్ పాడటం చాలా ప్లస్ అయింది. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తంత్ర రహస్యమేమిటన్నది ఉత్కంఠను పంచుతుంది. కథలోని మలుపులు ఆకట్టుకుంటాయి. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేస్తాం' అన్నారు. ఈ సినిమాకు కెమెరా: సాయిరాం ఉదయ్, విజయ్ భాస్కర్ సద్దాల; సంగీతం: ఆర్ఆర్ ధృవన్; సాహిత్యం: అలరాజు; నిర్మాతలు: నరేశ్‌బాబు పి, రవిచైతన్య; రచన-దర్శకతం: శ్రీనివాస్ గోపిశెట్టి.

# విజయవాడ హైవేపై భారీ రద్దీ

- సొంతూళ్లకు బయలదేరిన వందలాది వాహనాలు
- ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల పడిగాపులు
- వరుసగా రెండోరోజూ తప్పని ట్రాఫిక్ చిక్కులు

హైదరాబాద్ యదార్థవాది జనవరి13: విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సంక్రాంతి పండక్కి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో జాతీయ రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. తెలంగాణ కంటే..ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి పండగ భారీ స్థాయిలో జరుపుకుంటారు. ఎక్కడున్న కుటుంబ సభ్యులు అందరూ ఈ పండక్కి కలుసుకుని ఘనంగా జరుపుకుంటారు. పండక్కి వచ్చే జనాలతో ఏపీ గ్రామాలు కలకళలాడుతాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భాగ్యనగరం నుంచి గ్రామాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లడంతో ఎక్కడికక్కడ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తాయి. దీనికితోడు ఉదయం నుంచి కురుస్తున్న వర్షం కారణంగా వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాలకు వేల సంఖ్యలో వెళ్తున్న వాహనాలతో రద్దీ వాతావరణం కనిపిస్తోంది. దీంతో హైదరాబాద్-విజయవాడ హైవేపై నల్గొండజిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ దగ్గర వరుసగా మూడ్రోజులుగా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగడంతో రద్దీ చాలా పెరిగిపోతుందని వాహనదారులు చెబుతున్నారు. ఒకవైపు సొంత వాహనాలున్న వారు మరోవైపు ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాల్లో ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంది. శనివారం మకర సంక్రాంతిని కుటుంబసభ్యులతో జరుపుకోవాలని ఇళ్లకు పయనమ వుతున్నారు. రాజధాని నుంచి వచ్చే వాహనాలు యాదాద్రి భువనగిరిజిల్లా పంతంగి టోల్‌ప్లాజావద్ద బారులు తీరుతున్నాయి. ఖమ్మం భద్రాది నల్గొండ గుంటూరు ప్రకాశం విజయవాడ విజయనగరం శ్రీకాకుళం వైపు వేళ్లే వాహనాలన్నీ ఈ టోల్ ప్లాజా మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. పండక్కి రెండు రోజుల ముందే సొంతూళ్లకు పయనమవడంతో రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. మరీ ముఖ్యంగా.. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సంక్రాంతి రద్దీ కొనసాగుతోంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.1-3-183/40/46/29, GHANDHI NAGHAR, HYDERABAD-500080 TELANGANA STATE. CELL:8500765666, 9491330519.